కౌన్సిల్ ప్రస్తావన:

విషయము : నగరపంచాయితీ, మధిర - రెవిన్యూ విభాగం – నీటి వినిమయ చార్జీల పెంపుదల గురించి.

## ---

నగరపంచాయితీ, మధిర పరిధిలో ప్రస్తుతం 3,200 పంపు కనెక్షన్ల ద్వారా మంచి నీటి సరఫరా చేయుట జరుగుతున్నది. ఈ నీటి సరఫరాను వైరా నదిలోని ఇన్ ఫిల్టరేషన్ బావుల నుండి మోటార్ల ద్వారా సంపులోనికి పంపు చేస్తూ, సంపు నుండి (4) ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా పంపింగ్ చేయుట జరుగుతున్నది. దీనికి గాను ఈ క్రింది తెలిపిన విధంగా నగరపంచాయితీ నిధుల నుండి ఖర్చు చేయుట జరుగుతున్నది.

| I. కరెంట్ వినిమయ చార్జీలు | | |
|---|---|---|
| క్ర. సం. | వివరాలు | రూ. |
| 1 | మధిర పట్టణానికి నీటి సరఫరా కొరకు కరెంట్ చార్జీలు సం\|\|నకు | 33,12,000 |
| 2 | మడుపల్లి గ్రామంలో నీటి సరఫరా కొరకు కరెంట్ చార్జీలు సం\|\|నకు | 8,40,000 |
| 3 | అంబారుపేట గ్రామంలో నీటి సరఫరా కొరకు కరెంట్ చార్జీలు సం\|\|నకు | 1,08,000 |
| II. | మోటారు రిపేరు చార్జీలు సం\|\|నకు | 3,50,000 |
| III. | లీకేజీ మరియు ఇతర మరమ్మత్తులకు చార్జీలు సం\|\| నకు | 2,00,000 |
| | **మొత్తం** | **48,10,000/-** |

అలాగే ప్రస్తుతం నీటి వినిమయ చార్జీలు కనెక్షన్ ఒక్కంటికి నెలకు రూ. 30 చొప్పున సం|| మునకు రూ.360/- చొప్పున మొత్తం కనెక్షన్లకు రూ. 13,52,000/- మాత్రమే వినిమయ చార్జీలుగా జమ చేయబడుచున్నవి. అనగా రూ. 36 లక్షల అదనపు బారం నీటి సరఫరా ద్వారా నగరపంచాయితీ పై పడుచున్నది. దీని బర్తీ చేయుటకు గాను కనెక్షన్ ఒక్కంటికి నెలకు రూ.100/- చొప్పున వసూలు చేసిన యెడల సుమారు రూ. 58 లక్షల సం|| నికి మంచి నీటి సరఫరా కొరకు వెచ్చించుటకు వీలగును.

కావున ఇట్టి ఆర్థిక లోటును బర్తీ చేయుటకు మంచి నీటి సరఫరా చేయుటకు కనెక్షన్ ఒక్కంటికి నెలకు రూ. 100/- చొప్పున వసూలు చేయవలిసివున్నందున ఈ విషయం పై చర్చించి తీర్మాణం ఆమోదించుటకు కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టనైనది.

Sd/-
కమీషనర్
నగరపంచాయితీ, మధిర

Sd/-
చైర్ పర్సన్
నగరపంచాయితీ, మధిర

తీర్మానము నెం. 43

తేది. 22.12.2014.

Sd/-
చైర్ పర్సన్
నగరపంచాయితీ, మధిర.